TELANGANA
RESOURCE CENTRE
"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 01.11.2014:

**టిఆర్‌సి 146వ చర్చ "తెలంగాణలో విద్యుత్తు సమస్యలు-పరిష్కార మార్గాలు"**

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో టిఆర్‌సి 146వ చర్చగా"తెలంగాణలో విద్యుత్తు సమస్యలు-పరిష్కార మార్గాలు" కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో తెలంగాణ సౌతర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ డివిజనల్ ఇంజనీర్ పి. మోహన్ రెడ్డి, తెలంగాణ సౌతర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ డివిజనల్ ఇంజనీర్ మరియు తెలంగాణ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టిఇఇఎ) అడ్వైజర్ ఇంజనీర్ నీలం జానయ్య, తెలంగాణ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టిఇఇఎ) ప్రెసిడెంట్ ఇంజనీర్ ఎన్. శివాజీ, ప్రొ॥ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ జె. సురేష్, తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ మరియు అర్బన్ అండ్ రీజనల్ ప్లానర్ శ్రీ ఎమ్. వేదకుమార్, వరంగల్ వెటర్నరీ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ ఎం. లక్ష్మణ్, ప్రజా గాయకుడు గద్దర్ వక్తలుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా

తెలంగాణలో విద్యుత్ సంక్షోభం రావటానికి గత పాలకుల వైఖరే కారణమని, తెలంగాణ మొత్తం చూసుకున్నట్లయితే దాదాపు 7,500 మెగా వాట్ల విద్యుత్తు అవసరమున్నా, 6,500 మెగావాట్ల వరకూ మాత్రమే అందిస్తున్నారు.

మొత్తంగా గత పాలకుల నిర్లక్ష్యం వలన బొగ్గు, నీళ్ళు, భూమి లాంటి వనరులు ఎక్కువగా లభ్యం అయ్యే అవకాశం ఉన్నా అవసరాలకు కావలసినన్ని పవర్ ప్లాంట్లు కట్టకపోవటం, కనీసం ప్రక్క రాష్ట్రాలనుంచి కరెంటును ఎక్కువ ధరకు కొనుగోలు చేద్దామన్నా కారిడార్ లేకుండా కుట్రలు చేశారు.

ఉదా: 765కెవి లైను రాయచూర్-కర్నూల్-కృష్ణపట్నం-శ్రీకాకుళం తీసుకువెళ్ళారుకానీ, ఎక్కడా మహబూబ్‌నగర్, హైదరాబాద్‌కి కనెక్టివిటీ లేకుండా చేయటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం.

ఎ.పి. రి ఆర్గనైజేషన్ యాక్ట్ 2014 ప్రకారం తెలంగాణకు 53.89%. ఇప్పటికీ ఉన్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లలో మరియు ప్రస్తుత నిర్మాణంలో ఉన్న పవర్ ప్లాంట్‌లలో కూడా ఈ రేషియో ప్రకారం (పైన తెలపబడిన) తెలంగాణకు రావలసిన వాటాను ఇవ్వాలనే నిబంధనలు ఉన్నా అమలుచేయటం లేదు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్.

-కృష్ణపట్నంలో తెలంగాణకు ఆంధ్రాకు పవర్ ప్రాజెక్టు నిర్మాణంలో వాటా ఉంది. దాని ప్రకారం చూసినా మొత్తం విద్యుత్తులో 54% వాటా రావాలి. కానీ ఇప్పటికీ దాదాపు 500 మెగా యూనిట్లు కృష్ణపట్నం నుంచి పవర్ వచ్చినా తెలంగాణకు ఒక్క యూనిట్ కూడా ఇవ్వకపోవటం వలన దాదాపు 100 కోట్లకు పైగా నష్టం జరిగింది.

అదీకాకుండా హిందూజా(1040 మెగావాట్లు), థర్మోటెక్, కృష్ణపట్నం(2x800) ......వీటిలో న్యాయపరంగా దక్కాల్సిన విద్యుత్తు ఇవ్వమని చెప్పడం వితండవాదానికి దారి తీస్తుంది.

ఈ పరిస్థితులలో తెలంగాణలో ఉన్న విద్యుత్తు సమస్య పరిష్కరించుకోవడంలో ప్రజలు తమవంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఆసన్నమైంది.

- పవర్ సేవింగ్: 1 యూనిట్ ఆదా చేయడం అంటే 1.3 యూనిట్స్ జనరేషన్ చేసిన దానితో సమానం. ఇది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాల్సిన అవసరం ఉంది. ఇలా విద్యుత్తును ఆదా చేయగలిగితే రైతులకు కనీస

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

అవసరాలకు కనీసం 7 గంటలు విద్యుత్తు సరఫరా చేయటానికి అవకాశం ఉంది. దీనిని వైడ్ పబ్లిసిటీ చేయవలసిన అవసరం ఉంది. రైతులుకూడా తమవంతు బాధ్యతగా మీటర్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి. దీనివలన లో వోల్టేజీ సమస్య తగ్గటమే కాకుండా నాణ్యమైన విద్యుత్తు అందుతుంది. మరియు కరెంటు ఆదా చేసినవారవుతారు.

–ప్రజలు కొన్ని విషయాలు తెలుసుకోవాలి.

స్టార్ రేటెడ్  పరికరాలు (ఎల్ఇడి ల్యాంప్స్, సిఎఫ్ ఎల్ ల్యాంప్స్, క్వాలిటీ స్విచ్‌లు, ప్లగ్‌లు, (ఎమ్‌సిబిఎస్)మినీ సర్క్యూట్ బ్రైట్స్, ఐఎస్ఐ స్టార్ రేట్ ఉన్న వాటర్ పంప్ సెట్స్‌ను ఉపయోగించాలి.

– అన్ని గవర్నమెంట్ ఆఫీస్‌లలో, ఆఫీసర్స్ క్వార్టర్స్‌లో ఎసి లు ఆపేసేలా చర్యలు తీసుకోవాలి.

– జిహెచ్‌ఎంసి, గవర్నమెంట్ ఆఫీస్‌లలో, ప్రైవేట్ ఆఫీసులలో ఎల్ఇడి ల్యాంప్‌లు అమర్చాలి.

– ఆఫీసులలో ఉపయోగించే కంప్యూటర్స్ అవసరం ఉన్నపుడు మాత్రమే సర్వీసులో ఉంచడం అలవాటు చేసుకోవాలి.

– మిక్స్‌డ్ పవర్‌ను (సోలార్, విండ్, హైడల్......) నాన్ కన్వెన్షన్ పవర్స్‌ను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉంది.

– హౌస్ హోల్డర్స్‌కి పవర్ కన్సెంప్షన్ ఛార్ట్ ఉండేటట్లుగా చూడాలి.

– కొత్తగా కన్‌స్ట్రక్షన్ అవుతున్న ఇళ్ళకు పర్మిషన్ ఇస్తున్నపుడే సోలార్ రూఫ్ లను ఎంకరేజ్ చేసే విధంగా నిబంధనలు చేసే అవసరం ఉంది.

ఈ సమస్యపై జరుగుతున్న చర్చను దేశ వ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా డిబేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ చర్చ శాస్త్రీయంగా ముందుకు తీసుకువెళ్ళి దీనిలో ప్రజలను భాగస్వాములను చేసి, వారినుంచి పరిష్కారాలను తీసుకుని పై స్థాయిలో విన్నవించాలని పేర్కొన్నారు.

1930 నుండే హిమాయత్ సాగర్, నిజాం సాగర్ లాంటి వాటిని నిజాం ప్రభుత్వం నిర్మాణం చేసింది. అద్భుతమైన గొలుసు చెరువులను కాకతీయులు ఏర్పాటు చేశారు. హైద్రాబాద్ రాష్ట్రం అలానే ఉంటే తెలంగాణకు ఈ సమస్య ఉండేది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో పూర్తిగా తెలంగాణ ప్రాంతం వివక్షకు గురైంది. కనీసం ఇప్పుడైనా తెలంగాణ ప్రజలను విద్యుత్ కొరత నుంచి తప్పించి పునర్విభజన చట్టంలోని 12వ షెడ్యూల్ క్లాజ్ 2 లో ఉన్నట్లుగా 53.9% తెలంగాణకు, 46.1% ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాలి. వెంటనే ఇది జరిగితే తెలంగాణ వ్యవసాయ రంగాన్ని మనం కాపాడుకోవచ్చునని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంజనీర్ ఎండి సలీం, డి.పి. రెడ్డి, డి. వేలాద్రి, చందా రాములు, వెంకటరమణ, పిట్టల శ్రీశైలం, హరిత్, శ్రీనివాస్, పూజారి నర్సింగరావు, పి. సంపత్‌కుమార్, చల్లా కృష్ణారెడ్డి, సనాఉల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రిసోర్స్ సెంటర్**